క్లుప్తంగా

చేయూత



జనగామ: పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్య విద్యార్థి కందుకూరి వినయకుమార్ ఉన్నత చదువుల కోసం జనగామ ఆర్యవైశ్య హాస్టల్ కమిటీ చైర్మన్ పజ్జూరి లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో బుధవారం తండ్రి సత్యనారాయణకు రూ.25వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో వైశ్య హాస్టల్ కమిటీ కోశాధికారి జిడగం వీరేశం, కార్యదర్శి చీలా కిరణ్‌కుమార్, ఆర్యవైశ్య నాయకులు గట్టు వెంకటేశ్వర్లు, మాశెట్టి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

విరాళం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామంలో కనుకదుర్గ పరమేశ్వరీ అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం (తిరుపండగ) సందర్భంగా మాజీ సర్పంచ్, ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి ఆలయానికి రూ. 10 వేల విరాళం అందజేశారు. ఆలయ మొదటి అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల వేదమంత్రాల నడుమ అమ్మవారికి నిర్వహించిన అలంకరణ, అభిషేకం, కలశారాధన, మండపారాధన హవణం, మహాపూర్ణాహుతి కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

‘ఉపాధి’లో పొరపాట్లకు తావివ్వొద్దు

లింగాలఘణపురం: జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు పొరపాట్లకు తావివ్వొద్దని డీఆర్డీఓ మొగులప్ప సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ జరిగింది. సామాజిక తనిఖీలో పలు గ్రామాల కూలీల మస్టర్లలో దిద్దుబాటులు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. జరిగిన పొరబాట్లపై రూ.26 వేల రికవరీకి డీఆర్డీఓ ఆదేశించారు. కార్యక్రమంలో పర్సనల్ డీఆర్డీఓ చంద్రశేఖర్, ఎంపీడీ జలందర్‌రెడ్డి, ఎంపీఓ మల్లికార్జున్, ఇన్‌చార్జ్ ఏపీఓ బిక్షపతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

‘హామీల అమలులో కాంగ్రెస్ విఫలం’

రఘునాథపల్లి: మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ ఆరోపించారు. బుధవారం మండలంలోని పడమటిగూడెం, రాంరాయనిబంగ్లాలో ఆయన పార్టీ నాయకులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో అనేక పదవులు అనుభవించి స్వార్థ ప్రయోజనం కోసం కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పేందుకు ఎన్నికల్లో అతని కూతురు కావ్యను చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీటీసీ శాగ నాగరాజు, ఉప సర్పంచ్ సుధీర్, బీఆర్ఎస్ నాయకులు శివరాత్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఫొటోగ్రాఫర్ మృతి

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ రాపోలు మురళీ(48) గుండెపోటుతో బుధవారం ఉదయం మృతి చెందాడు. గుండెలో నొప్పి వస్తుందని చెప్పడంతో కుటుంబసభ్యులు జనగామ ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. 30 ఏళ్ల ఫొటోగ్రాఫర్‌గా అందరితో కలుపుగోలుగా ఆప్యాయతను చాటుకున్న మురళీ ఆకస్మిక మృతి పట్ల మండలకేంద్రంలో విషాదం నెలకొంది. మురళీ మృతిపై మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ సంతాపాన్ని తెలిపారు. విషయం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, బీఆర్ఎస్ నాయకులు ఆసీఫ్, షన్నా, హరీశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌తో పాటు మాజీ సర్పంచ్ మధుసూదన్, నాయకులు మురళీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుమారుడు ఎస్ఎస్‌యూఐ మండల ప్రధాన కార్యదర్శి సాయిగణేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పిడుగుపాటుకు గేదె..

కొడకండ్ల: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి పిడుగుపాటుకు పాడి గేదె మృతి చెందింది. రైతు నర్ర సోమనారి తన పాడి గేదెను వ్యవసాయ బావి వద్ద కట్టేసి రాగా.. పిడుగు పడి మృతి చెందింది. పిడుగు పాటుతో రూ.60 వేల విలువ చేసే గేదె మృతి చెంది తీవ్ర నష్టం వాటిల్లినందున ప్రభుత్వం ద్వారా పరిహారం అందించి ఆదుకొవాలని భాదిత రైతు కోరాడు.

కిష్టాపురంతండాలో దుక్కిటెద్దు..

పాలకుర్తి: పాలకుర్తి మండలం కిష్టాపురంతండాకు చెందిన బోడ దేవా దుక్కిటెద్దు మంగళవారం రాత్రి పిడుగు పాటుకు మృతి చెందింది. ఈదురుగాలులతో కూడిన వర్షంతోపాటు పిడుగు పడటంతో ఎద్దు మృతి చెందిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రూ. 80 వేల విలువైన ఎద్దు మృతి చెందిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



నర్మెట: ప్రచారం చేస్తున్న నాయకులు



జనగామ: 3వ వార్డులో ప్రభాకర్ ఆధ్వర్యంలో..



జనగామ: ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్



తరిగొప్పులలో..



బచ్చన్నపేట: కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ శైలజ

నర్మెట: కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించిన వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, బండి అశోక్, ప్రజ్ఞాపురం శ్రీధర్, భాగ్యలక్ష్మి, కుంటి జగన్, పల్లె ప్రభుదాస్, కొలెపాక స్వామి, శివరాత్రి మహేష్, పవన్, వలబోజు శ్రీనివాస్, కొన్నె అంజయ్య, తీగుళ్ళ భూపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

జనగామ: పట్టణంలోని 21, 3వ వార్డులో కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం చేపట్టారు. బోరెల్లి సిద్దులు, చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మోర్తాల ప్రభాకర్, మచ్చ ప్రవీణ్, గజ్జెల నితిన్, బొబ్బిశెట్టి కరుణాకర్, దేవేందర్, భాస్కర్, సాయిరామ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలకు ప్రజల బ్రహ్మరథం

ప్రత్యేక తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిపొందుతున్న ప్రజలు, ఎంపీ ఎన్నికల్లో అండగా నిలుస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. తరిగొప్పుల, బచ్చన్నపేట, నర్మెట, జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్, అడవి కేశ్వాపూర్‌లో బుధవారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. అడవికేశ్వాపూర్, ఎర్రగొల్లపహాడ్‌లో గడపగడపకు అనూహ్య స్పందన లభించిందన్నారు. బన్సీలాల్ నాయక్, నరేందర్ యాదవ్, చిర్ర సత్యనారాయణరెడ్డి, మహేందర్ రెడ్డి, బానోత్ భిక్షపతి, యానాల సిద్దారెడ్డి, అశోక్, శీను, చంద్రయ్యగౌడ్, శివనాయ, కొమురెల్లి, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

తరిగొప్పుల: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సుశీల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆరు గ్యారంటీలు అమలుచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుందన్నారు. తుమ్మలపల్లి మౌర్యశ్రీ, రజిత, శోభ, లక్ష్మి, సుజాత, కనకవ్వ, సువర్ణ, రమ, పుష్ప పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

బచ్చన్నపేట: సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధికి పాటు పడుతున్న అధికార కాంగ్రెస్ పార్టీనే ఎంపీ ఎన్నికల్లో ఆదరించాలని మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి కోరారు. మండలంలోని కొడవటూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ నీల శైలజరమేష్, పలు పార్టీల నాయకులు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి గంగం బుచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్, నిమ్మ కర్ణాకర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

మోసపూరిత ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదు



మాట్లాడుతున్న ఎర్రబెల్లి, పక్కన సిరికొండ

దేవరుప్పుల : మోసపూరిత వాగ్దానాలతో పాలనచేస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు ధర్మాపురం, మాధాపురం, కోలుకొండ, చౌడూరు, సింగరాజుపల్లి, సీతారాంపురం, పెద్ద, చిన్నమడూర్లు, కడవెండి, నీర్మాల, కామారెడ్డిగూడెంలో బీఆర్ఎస్ క్లస్టర్ విస్తృత సమావేశాల్లో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తాఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి, తీగల దయాకర్, చింత రవి, రామ్‌సింగ్, ఎంపీపీ సావిత్రిమల్లేషం, వైస్ఎంపీపీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి



రఘునాథపల్లి: మండల కేంద్రంలో విక్రయించిన వివాద స్థలం (ప్లాట్) ఏళ్లుగా రిజిస్ట్రేషన్ చేయకుండా.. తిరిగి తమ డబ్బులు ఇవ్వకుండా ఓ నాయకుడు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సార్ న్యాయం చేయాలని స్థానిక పేర్నె పుష్ప–బాలరాజు దంపతులు కోరుతున్నారు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి పుష్ప, బాలరాజులు అంబేడ్కర్ విగ్రహం ముందు న్యాయం చేయాలని నిరసన తెలిపారు. వివాద స్థలం తమకు వద్దని తిరిగి తమ డబ్బులు ఇవ్వాలని పలు మార్లు కోరినా.. తాను కడియం అనుచరుడిని అటూ డబ్బులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నాడని వాపోయారు. కడియం సార్ స్పందించి తమ డబ్బులు ఇప్పించాలని కోరారు.

‘సుధీర్‌కుమార్ గెలుపు ఖాయం’

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించేందుకోసం ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం బుధవారం నర్సింగాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

పరిశోధన పరిజ్ఞానం పెంచుకోవాలి

- మాండీ హోల్డింగ్స్ రిసోర్సు లీడర్ సాల్మాన్ దేవరం
- సీజేఐటీలో టెక్నోజిల్–24 ప్రారంభం



మాట్లాడుతున్న సాల్మాన దేవరం

జనగామ: విద్యార్థులు విద్యతో పాటు పరిశోధన పరిజ్ఞానం పెంచుకోవాలని మాండీ హోల్డింగ్స్ రిసోర్సు లీడర్, హెచ్‌ఆర్ మేనేజర్ సాల్మాన్ దేవరం, టెక్నికల్ సీనియర్ ఆర్కిటెక్టు సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం జనగామ మండలం యశ్వంతాపూర్ శ్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ డి.విజయపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన టెక్నోజిల్–2024 వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి రాణించాలంటే ప్రతిభా పాటవాలు కలిగి ఉండాలని, ప్రస్తుతం చేస్తున్న పరిశోధనలతో పాటు కొత్త వాటిపై దృష్టి సారించాలని సూచించారు. సీజేఐటీ డైరెక్టర్ వి.జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో 2006లో ప్రారంభమైన టెక్నోజిల్.. 18 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్నో విజయాలను సాధించిందన్నారు. టెక్నోజిల్ కన్వీనర్ పి.కర్ణాకర్ మాట్లాడుతూ సీజేఐటీ నుంచి 1,200, ఇతర కళాశాలల నుంచి మరో 300 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని, 700 పరిశోధన పత్రాలు, 150 ప్రయోగ పరికరాలు ప్రదర్శనకు ఎంపికయ్యాయని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు.

కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి



బమ్మెరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బమ్మెర, గూడూరులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా దృక్పథం కలిగి కావ్యకు లక్ష మెజార్టీ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6గ్యారంటీలను ప్రజలకు వివరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, దేవేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సేవాదళ్ రాష్ట్ర నాయకుడు ఆది నారాయణ, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణేష్, మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, మాచర్ల పుల్లయ్య, సీపీఎం నాయకుడు మాచర్ల సారయ్య పాల్గొన్నారు. కాగా, మల్లంపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

ఇంటింటా ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం బుధవారం పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మహిలలకు బొట్టు పెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీల అమలుపై వివరించారు. జీడీ రాంచందర్, పెసరు సారయ్య, కలీం, ఏలియా పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ప్రచారం

ఇప్పగూడెం గ్రామంలో సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొడెపాక యాకయ్య, కత్తుల కట్టయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గాజుల రజని అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బాలరాజు, రాజు,రాజన్న, సత్తయ్య, రవి ఉన్నారు.

కొడకండ్ల: ఇచ్చిన హామీలను అమలు చేసిన ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. కావ్యను గెలిపించాలని కోరుతూ మొండ్రాయిలో ప్రచారం నిర్వహించారు. శ్రీకాంత్, ప్రశాంత్, మహేష్, గణేష్, నరేష్ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశప్రగతి సాధ్యం



నర్మెట: అభివాదం చేస్తున్న బీజేపీ నాయకులు

నర్మెట: బీజేపీతోనే దేశప్రగతి, దేశరక్షణ సాధ్యమని భారత్‌ను ప్రపంచంలో నంబర్ వన్‌గా నిలిపిన ఘనత కేవలం ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందని జనగామ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ లింగాల హరిగౌడ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అధ్యక్షతన మండల కేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో బుధవారం ఏర్పాటు చేసిన బంజారా సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్రం నిధులతోనేనని.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసింది ఏమీలేదన్నారు. బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కన్వీనర్ బల్లా శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షుడు రామ్మోహన్ గౌడ్, దళితమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండ ప్రసాద్, గిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శి ధరావత్ శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొమ్మకంటి అనిల్ కుమార్, తరిగొప్పుల మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీని గెలిపించాలి

బచ్చన్నపేట: దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బీజేపీ పార్టీని ఎంపీ ఎన్నికల్లో గెలిపించి నరేంద్ర మోదీని మళ్లీ ప్రధాన మంత్రి చేయాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

‘సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించండి’



బచ్చన్నపేట: మాట్లాడుతున్న అబ్బాస్

బచ్చన్నపేట/నర్మెట: బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తున్న సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జనగామ కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ కోరారు. బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, నర్మెట మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బుధవారం ఆయన మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకను గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, సీపీఎం మండల బాధ్యుడు ప్రజ్ఞాపురం నర్సింహులు, సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్వీ రమ, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు రమణ, గంగసాని రఘుపాల్‌రెడ్డి, బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, భూక్య చందునాయక్, సోమన్న, మిన్నాలపురం ఎల్లయ్య, రావుల రవీందర్‌రెడ్డి, బలరాములు, నాయకులు పాల్గొన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్



కార్నర్ మీటింగ్‌లో కడియం శ్రీహరి

లింగాలఘణపురం : బీఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాల్లో కూరుకుపోవడంతోనే తాను అందులో ఉండలేక పోయానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరతో కలిసి మండలంలోని క్లెం, లింగాలఘణపురం, నెల్లుట్ల ప్రధాన కూడళ్లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. బీఆర్ఎస్ భూ కబ్జాలు, ఫోన్ ట్యాపింగ్‌లు, కాళేశ్వరం అక్రమాలతో అవినీతిమయమైందని, కవిత లిక్కర్ స్కాంలో వంద కోట్ల అక్రమాలకు పాల్పడిందని, అలాంటి పార్టీలో ఉండలేక పోయామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కడియం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివకుమార్, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, మాజీ సర్పంచ్‌లు విజయ్‌మనోహర్, స్వరూపరాణిభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ భిక్షపతి పాల్గొన్నారు.

అధికారులకు సౌకర్యాలు కల్పించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల విధులు నిర్వర్తించేందుకు వచ్చే అధికారులకు, సిబ్బందికి భోజనం, తాగు నీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓ, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఎన్నికల నిర్వహణపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లకు ఎండ తగలకుండా టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో చీకటి లేకుండా లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్లు, డీటీలు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీవి ఆర్భాటపు ప్రచారాలే..



మాట్లాడుతున్న మహాత్మా

రఘునాథపల్లి: తెలంగాణ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాల ప్రకారం, పదేళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రంలో కాని ఉమ్మడి జిల్లాలో చేసిన అభివృద్ధి ఏదని ..? కాంగ్రెస్ లీగల్ విభాగం పరిశీలకుడు నల్ల మహాత్మా ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో పలువురు న్యాయవాదులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీవి ఆర్భాటపు ప్రచారాలే తప్ప ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటీ కారిడార్‌ను ఏర్పాటు చేస్తే ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చేవన్నారు. ఉమ్మడి జిల్లాకు రావాల్సిన పరిశ్రమలు, నిధులను బీజేపీ ప్రభుత్వం గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు తరలించి తీరని అన్యాయం చేసిందన్నారు. మోసపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధిలో అసమానతలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు బీజేపీ కుట్రలు పన్నిందని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపు చేశాడని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తున్న ప్రతి పక్షాలు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి టికెట్లు ఎందుకు ఇచ్చారని ధ్వజమెత్తారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న విద్యావంతురాలైన కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, సీనియర్ న్యాయవాదులు నీల శ్రీధర్‌రావు, సూరం నర్సింహా, స్వామి, తీగల నర్సిరెడ్డి, ముగ్గు జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



15వ వార్డులో..

జనగామ: భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోరుతూ బుధవారం ఎమ్మెల్యే పల్లారాశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు 6వ వార్డులో తెలంగాణ ఉద్యమ నాయకురాలు గంగాభవాని, వార్డు అధ్యక్షుడు ఆంజనేయులు, భిక్షపతి, వెంకన్న, ప్రణయ్ దుర్గ, చంద్రకళ, జ్యోతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. అలాగే 3,15వ వార్డులో క్యామ మల్లేశం తరపున కౌన్సిలర్లు పగిడిపాటి సుధసుగుణాకర్‌రాజు, మారబోయిన పాండు, వార్డు అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మల్లేశంను గెలిపించాలని అభ్యర్థించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుస్థిర పాలన



కడవెండిలో మాట్లాడుతున్న ఝూన్సీరెడ్డి

దేవరుప్పుల: దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుస్థిర పాలన సాధ్యమని పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝూన్సీరెడ్డి అన్నారు. మండలంలోని కడవెండిలో వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం బుధవారం ర్యాలీ నిర్వహించిన అనంతరం ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్‌గాంధీని భావిప్రధానిగా చేసే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నూరు రాంబాబు, లీనారెడ్డి, పంతం అచ్చయ్య, పెద్ది శ్రీను, సోమనర్సోజీ, సుధాకర్, మహేందర్‌జీ, ఐలయ్య, రమేష్, నరేష్, భాషిపాక భిక్షపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్



జనగామ రూరల్: ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి టెట్ వివాదాం పరిష్కారంపై ఎన్సీటీఈ వివరణను వెల్లడించని విద్యాశాఖ కమిషనర్‌పై చర్య తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సీటీఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా.. అందరు టెట్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా కమిషనర్ వ్యవహరించారని మండిపడ్డారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల్లో స్పష్టత ఇవ్వకుండా గందరగోళానికి గురిచేశారని అన్నారు. ఎన్నికలు ముగిసేలోగా మరిన్ని అంశాలపై ఎన్సీటీఈ నుంచి వివరణ తీసుకుని పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, కనకయ్య, ఆగయ్య, ఉప్పలయ్య, రవీందర్, నాగరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

రఘునాథపల్లి/జఫర్‌గఢ్: కంచనపల్లి మాజీ సర్పంచ్ కడుదుల హరినాథ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, గౌడ, ముదిరాజ్ సంఘాల నాయకులు బుధవారం హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్యల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కడియం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో రాజు, ఎల్లయ్య, రాంచందర్, బుర్ర రవి, భిక్షపతి, వెంకటయ్య, సతీష్, ప్రభాకర్, ఉన్నారు. అలాగే జఫర్‌ఢ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు 200 మంది ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.